# మనిషి-మనసు



సారె
రామమోహన్‌రావు

సమయం పది గంటలయింది.

గుమస్తా గుర్నాధం ఆఫీసుకు బయలుదేరాడు.

ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర నాలు గొందలు సిటీ బస్సెక్కాడు.

బస్సు స్టేజీలలో ఆగుతూ పరుగెడుతోంది.

జనాలు ఎక్కుతున్నారు. దిగుతున్నారు.

గుర్నాధం ఆఫీసు ఫైళ్ళ గురించి ఆలోచిస్తున్నాడు.

కాన్వెంట్ జంక్షన్ దగ్గర ఓ బిచ్చగాడు బస్సెక్కాడు.

ఆ బిచ్చగాడు సన్యాసి వస్త్రాలు ధరించి వున్నాడు. భుజాన వల్లటి సంచీ వేలాడుతోంది. ఆ సంచిలోంచి ఏవో మురికి గుడ్డలు బయటికి తొంగి చూస్తున్నాయి. తైల సంస్కారంలేక జుట్టు అట్టలు కట్టకుపోయి వుంది. చేతిలో ఓ రేకు గిన్నె, కర్ర వున్నాయి. స్నానం చేసి ఎంత కాలమయిందో కాని వాడి ఒళ్ళు అదోలాంటి సీసు వాసన వేస్తోంది.

గుర్నాధానికి వాడిని చూగానే అసహ్యం కల్గింది. వాడి దగ్గరనుండి వస్తున్న చెడు వాసనకి కడుపులో తిప్పి వాంతి వచ్చినట్టయింది.

"ఛీ! ఛీ!!' అని మనసులోనే ఏవగించుకుని ముక్కు మూసుకున్నాడు ఓ క్షణం. తరువాత మళ్ళీ ఆఫీసు ఫైళ్ళ ఆలోచనలో పడిపోయాడు.

సిటీ బస్సు టి.ఐ.సి. పాయింటు దగ్గర ఆగింది. కండక్టర్ అందరి టిక్కెట్లు కట్ చేశాడు. బస్సు మళ్ళీ ముందుకు కదిలింది. కొద్ది దూరం వెళ్ళిందో లేదో చెకింగ్ స్క్వాడ్ బస్సాపి ప్రయాణీకుల దగ్గర టిక్కెట్లు చెక్ చెయ్యడం ప్రారంభించాడు. గుర్నాధం ఆఫీసు ఫైళ్ళ ఆలోచనలో పడిపోయి టిక్కెట్టు తీసుకోవడం మరచిపోయాడు. **టిక్కెట్** తీసుకోడం మర్చిపోయానంటే చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు వూరుకుంటారా?

ఈసురోమంటూ యాభై రూపాయలు ఫైన్ కట్టుకున్నాడు గుర్నాధం.

ఆ సమయంలో పైసా టికెట్ తియ్యకుండా చెకింగ్ ఇన్‌స్పెక్టర్ల ఎదురగానే రీవిగా బస్సు దిగి వెళ్ళిపోయిన ఆ సన్యాసి డ్రస్సు బిచ్చగాడిని చూసి తను ఆ బిచ్చగాడినైనా బాగుండునని, ఆ యాభై రూపాయలు మిగులునని మనసులోనే వాపోయాడు గుర్నాధం.

కాని, ఆ బిచ్చగాడిని చూడగానే తనకి అసహ్యం వేసి కడుపులో తిప్పి వాంతి రాబోయిన వైనం మాత్రం పాపం! గుర్నాధానికి గుర్తే రాలేదు.

47వ పేజీ తరువాయి

"అయితే విను. నేను గోవిందరావునే సెలక్ట్ చేసుకున్నాను" అంది వందిత.

"సుధాకరరావును ఇష్టపడతావనుకున్నాను" అంది సావిత్రి నవ్వుతూ.

"మవ్వు ఇష్టపడితే అతన్ని నువ్వే చేసుకో" అంది వందిత.

"నేనా! అతను నీ ఇంటర్వ్యూకి వచ్చాడు కాని నన్ను పెళ్ళాడడానికి కాదు" అంది సావిత్రి.

"కావచ్చు- కాని అతనికి నువ్వు కూడా నచ్చావు. అందుకే అతను తికమకపడి ఎవరు పెళ్ళికూతురో తెలియక వందిత ఎవరూ అని అడిగాడు. ఆ క్షణంలో వందిత నువ్వు అన్నా అతనికి ఆక్షేపణ వుండదు"

"బాగానే వుంది నీ విశ్లేషణ. అయితే అతను నీకెందుకు నచ్చలేదు?" ఆసక్తిగా అడిగింది సావిత్రి.

"నీకు అతను నచ్చాడు కనుక" కొంటెగా జవాబిచ్చింది వందిత.

"అదేం మాట?" చిరుకోపంగా అడిగింది సావిత్రి.

"దానిదేముంది సావిత్రీ. నీకు నచ్చిన వ్యక్తి నాకు నచ్చాలని లేదు. నాకు నచ్చిన వ్యక్తి నీకు నచ్చాలని లేదు. నాకు గోవిందరావు, అతని అభిప్రాయాలు, అతని కుటుంబ ఆప్యాయతలు బాగా నచ్చాయి. అతనికి కాస్త అందగా నిలబడితే చాలు- హిమాలయం అంత ఎత్తు ఎదిగిపోగలడు. మానవత్వాలకు విలువ లేకుండా- ధనార్జనే ధ్యేయంగా పెట్టుకుని- ఆప్యాయతలని, అనుబంధాలని త్రోసిరాజని తోడబుట్టినవారిని, తల్లిని గౌరవించలేని బలరాం భార్యని కొత్తలో మోజు కొద్దీ ప్రేమగా గౌరవంగా చూసినా తర్వాత అతని స్వార్థం ముందు మనం కూడా అణగారిపోతాం. సరిగ్గా నాకు నచ్చనివి ఇవే. అందుకే బలరాంకి పూర్తి వ్యతిరేకువైన గోవిందరావునే ఎన్నుకున్నాను. సుధాకర్ అంటావా! నాకతని ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ నచ్చలేదు. చిన్నవాడిని నాకెందుకు అనే స్వభావం. ఆ ఇంట్లో ఎవరిది వారిదే ధోరణి- ఒకరికొకరు కలసిరారు. తల్లీతండ్రీ అందరితో విసిగిపోయి వుంటారు. అతనికి ఉద్యోగిని భార్య అక్కర్లేదు. ఇంటిపట్టున వుండే భార్య కావాలి. నీకు ఉద్యోగాలమీద ఇంట్రస్టు లేదు కదా- నీకు అతను సరిగ్గా సరిపోతాడు.

నా వ్యక్తిత్వాన్ని, నన్ను గౌరవించే స్వభావం గోవిందరావుకే వుంటుంది. తమలో ఒకరుగా ప్రేమాదరణలు పంచే మనస్తత్వం ఆ కుటుంబంలోనే దొరుకుతుంది నాకు. ఎందుకంటే నేను ఒక్కత్తినే మా ఇంట్లో. నాకు నలుగురంటే ఇష్టం. అందుకే అతన్ని ఎన్నుకున్నాను. అతనికి అన్నివిధాలా సాయపడతాను. మమతానురాగాలే పెట్టుబడిగా **వుండే ఆ కుటుంబంలో నేనూ ఒక భాగస్వామినై మానవత్వపు విలువలను గౌరవించే చదువుకున్న అమ్మాయిలున్నారు సుమా అని నిరూపిస్తాను"** అంది.

వందిత మాటలు వింటూ అందులో నిగూఢతని గుర్తించి మనస్ఫూర్తిగా అభినందించింది సావిత్రి.

"మరి క్రాంతికుమార్ గురించి చెప్పవా!"

"అతనూ మంచివాడే. కాకపోతే అతనికి సంపాదించడం, ఖర్చు పెట్టడం తెలిసినంతగా మిగిలినవి పట్టవు. అయితే అతనికీ మంచి పిల్ల దొరకాలని మనం కోరుకుందాం" అంది వందిత.

"అవున్లే- చెప్పాల్సి వస్తే క్రాంతికుమార్‌కి మంచి ఉద్యోగం వుంది. నాలుగు రూపాయలు పోగేయగల తెలివి వుంది. మా బాబాయిగారి అమ్మాయి గౌరికి కుదిరిస్తే బాగుంటుందేమో- అబ్బాయి కూడా బాగానే వున్నాడు. గౌరి కూడా మనతో చదివిందే గదా!"

"బాగానే వుండవచ్చు- కానీ వీళ్లంతా నన్ను చూడడానికని వచ్చినవాళ్లు. గౌరి విషయం క్రాంతికుమార్‌కి రాసి అతని అభిప్రాయం కనుక్కుందాము. అలాగే సుధాకర్‌కి కూడా రాసి వాళ్ళకి అభ్యంతరం లేకపోతే సెటిల్ చేసుకోవచ్చు. ఇక మీ బాబాయికి, గౌరికి, క్రాంతికుమార్‌కి, సుధాకర్‌కి, గోవిందరావుకి లెటర్స్ కొట్టు" అంటూ లేచింది వందిత.

సావిత్రి ఆలస్యం అమృతం విషం అన్నట్టు చకచకా ఉత్తరాల పనిలో నిమగ్నమయింది.